


డాక్టర్ కుమార్ ఎమ్.డి.డి.సి.ఎఫ్.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫొరెన్సిక్ మెడిసిన్.

ఆ గదిలో సబ్ ఇన్స్‌పెక్టర్ వ్యాఘేశ్వరరావు, కుమార్ మిగిలారు—ఏవో ఫైల్స్ చూసుకుంటున్న కుమార్‌ని, గదిలోని నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ మాట్లాడ సాగాడు ఎస్.ఐ. మా అంచనాల ప్రకారం ఈ కేసు 'ఇంట్రా క్రేనియల్ హెమరేజ్' వల్ల చనిపోయాడని రిపోర్టు చేశాం. మీ పోస్టుమార్టమ్ ఫైండింగ్స్ ఏమిటి డాక్టర్?

కుమార్ తలెత్తాడు—మీరీ కేసునింత ఇంటరెస్ట్ తీసుకుని పరిశీలిస్తున్నారేం—నాకోసం రెండు మూడు సార్లు తిరిగారటగా డిపార్ట్‌మెంట్‌కి...

"మా డ్యూటీ అలాంటిది కదా డాక్టర్..."

"ఓ.కె. మీరు రిపోర్టుచేసిందే, ధృవపర్చ బడింది... సాయంత్రం రండి. అప్పటికి ఆ కాయితాలు టైప్ చేయించి వుంచుతాను".

థాంక్యూ డాక్టర్...అనుకున్నది సాధించానన్న తృప్తితో బయటికి నడిచాడు వ్యాఘేశ్వరరావ్.

* * * * * *

గుడ్‌మాణింగ్ సార్..

యస్..కమిన్..

నా పేరు యాదగిరి. మాది నల్గొండ సాబ్... ఇక్కడి కెవర్దయినా బాడీని తెచ్చేరాసాబ్ నిన్నా పోస్ట్‌మార్టమ్ కోసమని...జీప్‌లో ఎస్.ఐ. ఇంకా ఎవురె వురో తెచ్చిన్రా సాబ్—అన్నీ కూడబలుక్కున్నట్టు తెలంగాణాయాసలో అతను చెప్తుంటే కుమార్ శ్రద్ధగా వింటున్నాడు—చూస్తే చదువుకున్నట్టుగా కన్పడుతు న్నాడు.

"అవును..ఏం?"

"ఎట్లా చచ్చిపోయాడు సాబ్"?

"మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి చనిపోయా

# కాలమ్ దాటిన కథ

డతను.. వివరించాడు కుమార్.

నో డాక్టర్ సాబ్..జరిగింది చెప్తావినండి—మేమడ విలో కుందేలు పిల్లల్ని యేటాడటాన్కి యెల్తావుంటాం సాబ్. నిన్న గూడ యిట్లనే పోతావున్నాం నేను, మా

## "డెత్-కాజ్"

మావ.. చలికాలంకదా సాబ్ పైన నల్లటి దుప్పట్లు కప్పుకొని, మెల్లె అడుగు లెడంగా నడుస్తావున్నాం... ఇంతలో మా మావ కుందేలు కన్పడితే నక్కి నక్కి పోతావున్నాడు-నేను నెమ్మదిగా వస్తావున్నా, హఠాత్తుగా ఒక్కరుపు అరిసి పడిపోయాడు మా మావ-తుపాకీ.



మోత వినబడింది-అక్కడ్నే పొదమాట్న శానాసేపు దాక్కున్నా—ఎవరో ఎస్నై, మరో ఇద్దరు తెల్ల బట్టలేసు కున్నోళ్లు గబగబ వొచ్చిన్రు-జీపల ఏస్కుని తీస్కపో యిన్రు. నేనా జీప్‌ని, నంబర్ని గుర్తెట్టుకుని పోలీస్ టేసన్‌కొచ్చి ఎంక్వాయిరి చేస్తి-అదే ఎస్.ఐ గారిదని చెప్పిన్రు ఆళ్లు. అక్కడినుండి హాస్పిటల్‌కి పోయేన్రు —శవాలు ఎక్కడ పోస్ట్‌మార్టమ్ చేస్తారని అడిగితే గవర్నమెంట్ హాస్పిటల్ అని అక్కడోళ్లే చెప్పిన్రు— అడక్కబోతే మీపేరు సెప్పి—ఈ టయంలో కాలేజీలో వుంటరని చెప్పిన్రు. అంతా చెప్పి ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చాడతను.

మీరేం చేస్తున్నారు? అడిగాడు కుమార్.

ఇంటర్ సగంలోనే మానేసి ఇంటిపనులు చేస్కుం టున్నా సాబ్—మాకుద్యోగాలు ఎవురిస్తారు—పెద్ద చదువులోళ్లే చానా కష్టాలు పడుతూంటే...

ఈ విషయంలో మీర్నాకు న్యాయం చేయండి సాబ్.. మా మామే నాకు దిక్కు..ఆ దిక్కుకూడా లేకుండా చేసిన్రు.."

"తప్పకుండా" హామీ ఇచ్చాడు డాక్టర్ కుమార్.. స్కూటర్ హాస్పిటల్ వైపు దూసుకుపోయింది.

* * * * * *

"సారీ మిస్టర్ వ్యాఘేశ్వరరావ్‌గారూ-ఇంతకు ముందు మేం చెప్పినట్టు ఆ కేసు 'ఇంట్రా క్రేనియల్ హెమరేజ్' వల్ల చనిపోలేదు..రిపీట్ పోస్ట్‌మార్టంలో అతని మెదడులో 'బుల్లెట్' దొరికింది...ఐకెన్ స్యూర్‌లీ సే దట్ ఇట్స్ ఏ మర్డర్!!"-ఒక్కోమాట అంటూ రియాక్షన్ కోసం అతని ముఖంలోకి చూస్తున్నాడు కుమార్. వ్యాఘేశ్వరరావు ముఖం వెం టనే కత్తి వాటుకు నెత్తురు చుక్కలేనట్టు నల్లగా మారడం గమనించాడు కుమార్.

చివరిగా " తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. దాన్ని కప్పిపుచ్చాలనుకోడం పెద్ద నేరం"

వ్యాఘేశ్వరరావు తలదించుకున్నాడు తప్పు ఒప్పు కొంటున్నట్టు..

—ఆర్.హిమబిందు.